www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 9 నవంబర్ 2024

ఓటు చెరువులో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

ప్రజా పోరులో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు



ప్రజాపోరు కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, నాయకులు, స్థానికులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పోరు చిత్తూరు నగరంలో శుక్రవారం ఓటు చెరువులో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ ఓటు చెరువులో డ్రైనేజీ నీరంతా ఇళ్లల్లోకి వచ్చి ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ నివసిస్తున్నదంతా పేదలే అన్నారు. సంవత్సరాలకు కొద్ది సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని, పేదలకు ఇబ్బంది కలగకుండా సరైన సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. ఇదే కాకుండా కుటుంబంలో పిల్లల పెద్దవారైన తర్వాత పెళ్లి అయిన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాగునీటి సమస్య కూడా ఉందని ప్రజలు సిపిఎం ప్రచార కార్యక్రమంలో తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పేదలు ఉన్న ఓటు చెరువు కాలనీపై అధికారులు దష్టిపెట్టాలని కోరారు. పేదల నివసిస్తున్న కాలనీలపై ప్రత్యేక దష్టి పెట్టి మౌలిక వసతులు కల్పించాలని లేని పక్షంలో 14వ తేదీన పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని ఈ ప్రజాపోరు ప్రచార కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి సురేంద్రన్, నాయకులు బాలసుబ్రమణ్యం, దాము, కాలనీ ప్రజలు రాము తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్!

- పథక అమలులో గందరగోళం
- అర్హులమా..? అనర్హులమా..? లబ్ధిదారుల పెదవివిరుపు
- గ్యాస్ డీలర్ కంపెనీ కార్యాలయాలకు పరుగులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు దారులకు దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. అయితే అందులో అర్హులు, అనర్హులు అన్న ప్రస్తావన గందరగోళానికి దారి తీస్తోంది. ఇందులో ఈకేవైసీ చేసుకోలేదని, రెండు కన్నెక్షన్లు ఉన్నాయి ఇలాంటి సాంకేతిక సమస్యలతో గ్యాస్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు విర్ధుంగా అనర్హులుగా ప్రకటించేస్తున్నారు. గ్యాస్ సరఫరా చేసే బాయ్స్ గ్యాస్ సరఫరా సందర్భంగా ఈకేవైసి చేశారు. అయితే ప్రస్తుతం అనేక మందికి ఈకేవైసి కాలేదంటున్నారు. దీనిక బాధ్యత ఎవ్వరు.. గ్యాస్ సరఫరా కంపెనీ కార్యాలయాల వద్దకు లబ్దిదారులు పరుగులు పెడుతున్నారు. లబ్దిదార్లకు సమాధానం చెప్పకుండా పౌరసంభందాల శాఖను సంప్రదించండంటున్నారు. మొబైల్ ఫోన్స్‌లో మీరు ఉచిత గ్యాస్‌కు అర్హులు అని మెసేజీలు రాకపోవడంతో గ్యాస్ సరఫరా కంపెనీ కార్యాలయాల వైపు లబ్దిదార్లు పరుగులు పెడుతుండడం వంటి పరిస్థితి కనిపిస్తున్నాయి..

జిల్లాలో గ్యాస్ వినియోగదారుల వివరాలు ఇలా..

చిత్తూరు జిల్లాలో తెల్లరేషన్‌కార్డులు 5,43,202 ఉన్నాయి. ఎల్‌పిజి కన్నెక్షన్లు 5,80,297 ఉన్నాయి. దీపం -2 పథకం ద్వారా శుక్రవారం నాటికి 1,11,165మంది సిలిండర్లు బుక్ చేసుకుంటే 64,759సిలిండర్లు పంపిణీ చేశారు. 10,994మందికి సబ్సిడీ జమ చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ చెబుతోంది. సిలిండ్ సరఫరా చేసిన 24 నుంచి 48గంటల లోపు లబ్దిదార్ల ఖాతాల్లో సబ్సిడీ నగదు అంటే గ్యాస్ సిలిండ్ కోసం మనం చెల్లించిన నగదులో 19.74శాతం మన బ్యాంకు ఖాతాలో సబ్సిడీ రూపంలో ప్రభుత్వం నుంచి తిరిగి జమచేయబడతాయి. గ్యాస్ సిలిండ్ ధర రూ.837 చెల్లించాలి ఇది మన ఇంటి వరకు గ్యాస్ తీసుకొచ్చి సరఫరా చేయాల్సి ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో అంటే గ్రామీణ ప్రాంతాల్లో ఒకే చోట గ్యాస్ బండి ఆపి ఇంటి వద్దకు గ్యాస్ సిలిండ్ చేర్చకుండా రూ.837 తోపాటు అదనంగా రూ.40 నుంచి రూ.50లు తీసుకుంటున్నారనే అరోపనులున్నాయి.

అర్హులమా... అనర్హులమా..

అనేక మంది తెల్లరేషన్ కార్డుదారులకు తాము ఉచిత గ్యాస్ దీపం -2 పథకానికి అర్హులమా...? అనర్హులమా అనే ప్రశ్న తలెత్తుతోంది. తాము ఎందుకు అనర్హులో చెప్పేవారు లేక గోంధరగోళానికి గురవుతున్నారు. ఎక్కడికి వెళ్ళాలో తెలియక తికమకపడుతున్నారు. సాంకేతిక సమస్యలంటూ గ్యాస్ డీలర్లు లబ్దిదార్ల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక చేతులెత్తేస్తున్నారు. తమ సమస్యలను నివృత్తి చేసుకొనేందుకు లబ్దిదారులు టోల్‌ఫ్రీ నెంబర్ 1967 ఫోన్ నెంబర్‌ను ఏర్పాటు చేసినా ఈకేవైసి, ఇతర సాంకేతిక సమస్యల కోసం గ్యాస్ కంపెనీ డీలర్లనే సంప్రదించాలని సలహాలిస్తున్నారు. మొదటి సిలిండర్ దీపం పథకం ప్రారంభించిన అక్టోబర్ 31 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు బుక్ చేసుకోవచ్చు. రెండో సిలిండ్ మార్చి 31 నుంచి మూడు నెలల వ్యవధిలో బుక్ చేసుకోవచ్చు. ఇలా ఏడాదికి మూడు సిలిండర్లు దీపం పథకం ద్వారా ఉచితంగా పొందే అవకాశం ఉంది.

ఉచిత గ్యాస్ పథకానికి నేను అర్హురాలినేనా..

మాది జిల్లా కేంద్రంలోని ఓటి చెరువు. కలెక్టరేట్‌కు రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న దళితవాడ. నాకు తెల్లరేషన్ కార్డు ఉంది. గ్యాస్ బుక్ చేసి ఐదు రోజులవుతున్నా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమకాలేదు. మీరు అర్హులు, అనర్హులు అంటూ ఎలాంటి మెసేజీ రాలేదు. నాకు దీపం పథకం వర్తింస్తుందా లేదా తెలియడం లేదు.

- రంగమ్మ ఓటి చెరువు

చవటపల్లి హెల్త్ సెంటర్ తనిఖీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు నగర పరిధిలోని టీ చవటపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్పెషల్ టీం తనిఖీ చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు ఇచ్చేటటువంటి అన్ని రకాల ఉచిత ఆరోగ్య సేవలను తనిఖీ చేశారు. ఓపి, (ఈహెచ్ఆర్) ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ మెయింటినెన్స్, ల్యాబ్ పరీక్షలు, మందుల పంపిణీ, వాక్సిన్ నిల్వ, అసంక్రమణ వ్యాధులకు బిపి, షుగర్, థైరాయిడ్, గుండె వ్యాధులు, పక్షవాతం తదితర వాటికి ఇస్తున్న సేవలను, ఈ సంజీవనికి వచ్చే కాల్స్ పై, టీబీ కేసులకు ఇస్తున్న చికిత్స పై, లేప్రోసీ కేసులపై, ఏఎన్ఎం ఏపీ హెల్త్ ఆప్‌లో నమోదు చేసే అన్ని రకాల సేవలపై, ఈ ఆశ యాప్‌లో ఆశ కార్యకర్తలు నమోదు చేసి అన్నీ సేవలపై, హెల్త్ సెంటర్‌లో పనిచేసే సిబ్బంది సమస్యలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, ఎపిడి మియాలజిస్ట్ శ్రీవాణి, డాక్టర్ దిలీప్ కుమార్, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న స్పెషల్ టీం

కంప్యూటర్ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఉచిత డీఎస్సీ శిక్షణకై ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల ఎంపిక కొరకు ఈ నెల 10న నిర్వహించనున్న కంప్యూటర్ పరీక్షను వాయిదా వేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు, కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాలలో శాసన మండలి ఎన్నికల ప్రకటన జారి చేసినందున, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోనికి వచ్చినందున, ఉచిత డీఎస్సీ శిక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల ఎంపిక కొరకు జరుపు పరీక్ష వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

సెలవు దినాల్లో పాఠశాల నడిపితే కఠిన చర్యలు

- చిత్తూరు డీఈవో హెచ్చరిక

ప్రజాశక్తి-చిత్తూరు టౌన్: సెలవు దినాల్లో పాఠశాల నడిపితే కఠిన చర్యలు తప్పవని చిత్తూరు డీఈవో వరలక్ష్మి ఓ ప్రకటనలో హెచ్చరించారు. రెండవ శనివారం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు ఎలాంటి క్లాసులు నిర్వహించరాదని, అలా నిర్వహించినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కేన్సర్ స్క్రీనింగ్ ఇంటింటా చేపట్టాలి

కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డీఎంహెచ్‌వో, వైద్యాధికారులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రతి ఇంటా కేన్సర్ స్క్రీనింగ్ చేపట్టాలని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కరుణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంగళగిరి నుంచి విడియో కన్ఫరెన్స్ ద్వారా జిల్లా ప్రోగ్రాం అధికారులు, డీఎంహెచ్‌వోలతో మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఇంటింటా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. బిపి, షుగర్, గుండె జబ్బులు, థైరాయిడ్, పక్షవాతం, క్యాన్సర్లు మొదలగు వాటిని త్వరిత గతిన గుర్తిస్తే సులభంగా చికిత్స చేయవచ్చు అని సూచించారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో క్వాలిటీగా చేయాలని తెలిపారు. ఈనెల 8, 9 తేదీలలో పిహెచ్సిలో అందరి స్టాఫ్‌కి పూర్తి ట్రైనింగ్ క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి, ఎన్‌సిడి, ఆర్‌బిఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష, ఏపీడీ మియాలజీస్ట్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిర్మూలనకై మెగా జాబ్ మేళా



ప్రిన్సిపల్ నారాయణమూర్తి

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ నిర్మూలనకై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమూర్తి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని కాల్ సెంటర్ ప్రతినిధులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి, తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, ఇంగ్లీషు భాషలలో ప్రావీణ్యం కలిగిన వారిని టెలికాలర్స్‌గా ఎంపిక చేయనున్నామన్నారు. కావున నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గోకులం షెడ్‌ల నిర్మాణానికి జియో ట్యాగింగ్ తప్పనిసరి

బిల్లులు వెంటనే అప్‌లోడ్ చేయండి: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గోకులం షెడ్‌ల నిర్మాణంలో వెటర్నరీ అసిస్టెంట్లు ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన పెంచాలని కలెక్టర్ సుమిత్ కుమార్ డ్యామా, పశు సంవర్ధక శాఖ ఏడి, ఏపిఓలు, వెటర్నరీ డాక్టర్‌లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా గోకులం షెడ్‌ల పురోగతిపై జిల్లా కలెక్టర్ డ్యామా పీడీ రవి కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్‌తో కలసి ఏడిలు, ఏపిఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,327 గోకులం షెడ్‌లు మంజూరు కావడం జరిగిందని, ఇందులో 1,911కు టెక్నికల్ శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, 1377కు జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 460పనులు గ్రౌండింగ్ కావడం జరిగిందని తెలిపారు. పనులు మంజూరైన చోట టెక్నికల్ శాంక్షన్ వచ్చిన వెంటనే జియో ట్యాగింగ్ తప్పనిసరిగా చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. వంద శాతం టెక్నికల్ శాంక్షన్, జియో ట్యాగింగ్ చేయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. భౌతికంగా పనులు పూర్తి అయిన చోట అందుకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం గోకులం షెడ్ల నిర్మాణం జరగాలన్నారు. మండలాల వారీగా మంజూరైన గోకులం షెడ్‌లలో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు.

వైసీపీ మండల నేతపై దాడి

వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వైసీపీ నేతపై దాడి జరిగిన సంఘటన శుక్రవారం చిత్తూరు నగరంలోని కట్టమంచి సర్కిల్ వద్ద చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పూతలపట్టు మండల వైసీపీ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మరో ఇద్దరు స్నేహితులతో తన వాహనంలో పూతలపట్టు నుంచి కట్టమంచిలోని తన నివాసానికి వస్తున్న కారును వెనక నుంచి ఇనోవా, షిఫ్ట్ కార్లలో వెంబడించిన గుర్తుతెలియని వ్యక్తులు కట్టమంచి సాయిబాబా గుడి వద్ద అడ్డగించి రాళ్ల దాడి చేశారు. అక్కడి నుంచి తప్పించుకొని ఎల్జిబి టవర్స్ వద్ద వెళుతున్న శ్రీకాంత్ కారును రోడ్డుపైనే అడ్డగించి దాడి చేశారు. ఈ దాడిలో స్వల్ప గాయాల పాలైన శ్రీకాంత్ రెడ్డి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీకాంత్ రెడ్డిని వైసీపీ చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విజయానంద రెడ్డి పరామర్శించారు. దాడులకు పాల్పడడం దారుణమని, దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.

పరామర్శిస్తున్న విజయానందరెడ్డి

స్కిల్ డెవెలప్మెంట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-తవణంపల్లి: మండలంలోని దిగువమాఘం గ్రామంలో నూతనంగా నిర్మించిన అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను శుక్రవారం కంపెనీ ఛైర్మన్ గల్లా జయదేవ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాజన్న ఫౌండేషన్ సౌజన్యంతో రూ.25కోట్లతో నిర్మించిన భవనం అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఎలక్ట్రిషన్, ప్లంబింగ్, ఎయిర్ కండిషన్, ఎలక్ట్రానిక్స్ విభాగాలలో నైపుణ్యాలు, జ్ఞానంతో వ్యక్తులకు సాధికారత కల్పించడంలో మెరుగైన జీవనోపాధి అవకాశాలను అందిస్తుందని, నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి చేయడమే కాకుండా వారికి అమరాజా సంస్థల్లో పాటు ప్రముఖమైన పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రధానంగా గ్రామీణ యువతను ప్రోత్సహిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించి సమగ్రమైన, స్థిరమైన భవిష్యత్తును సృష్టించడం దీని ముఖ్య లక్ష్యం అంటూ ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఈ దిగువమాఘం ప్రాంతంలో తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అమర రాజా సిఓఓ నరసింహులు నాయుడు, సిహెచ్ఆర్ హెడ్ జై కృష్ణ, రాజన్నా ఫౌండేషన నిర్వాహకులు రాళ్ళపల్లి సతీష్, డీన్ రవికుమార్, అమర రాజ ఎలక్ట్రానిక్స్ సిఈఓ సాజన్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న గల్లా జయదేవ్

బెల్ట్‌షాపుల నిషేదంలో ప్రభుత్వం విఫలం

- వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి-విజయపురం(నగరి): బెల్ట్‌షాపుల నిషేదంలో ప్రభుత్వం విఫలమైందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మహిళలు బెల్ట్ షాపు నిర్వాహకుని పట్టి ఇవ్వడంపై ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. హోం మంత్రి స్వంత జిల్లా అనకాపల్లి మండలం తగరంపూడిలో బెల్ట్ షాపులపై స్వచ్చందంగా మహిళలు తిరుగుబాటు చేసి పోలీసులకు పట్టివ్వడమే ఇందుకు సాక్ష్యమన్నారు. పోలీసులు బెల్ట్‌షాపు నిర్వాహకుడి నుంచి 121 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు ఎక్కడా లేవని చెప్పిన హోం మంత్రి ఇప్పుడు ఏం సమాధానం చెబుతారన్నారని ప్రశ్నించారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఐదు లక్షల జరిమానా విధిస్తామన్న సీఎం చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదన్నారు. బెల్ట్ షాపుల నిషేదంపై ప్రభుత్వం విఫలమైందన్నారు.

పారిశుధ్యం మెరుగుపడాలి: డీపీవో

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలని, అందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీపీవో పార్వతి అన్నారు. మండల కేంద్రంలోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షిత మంచినీటి ట్యాంకులను 15 రోజులకోసారి క్లోరినేషన్ చేయించాలన్నారు. గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలకుండా పంచాయతీ సెక్రటరీలు ఆరోగ్య సిబ్బందితో కలిసి వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వాటి నిర్మాణం చేపట్టాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకర్లను నెలలో రెండుసార్లు శుద్ధి చేయించి జియో టాకింగ్ ద్వారా ఫోటోలు, వీడియోలను రికార్డ్ చేయించాలన్నారు. అనంతరం డిపిఓ పార్వతి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. బయోమెట్రిక్ అటెండెన్స్ సరిగా చేయని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలని చెప్పారు. పంచాయతీలో ఇంటి పన్నుల రికార్డులు నిర్వహించాలని పారిశుధ్య పనులు మెరుగుపరచాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం, పంచాయతీ సెక్రటరీలు గ్రీన్ అంబాసిడర్‌లు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో

త్వరలో కుప్పంకు విద్యుత్ బస్సులు

ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం

ప్రజాశక్తి-కుప్పం టౌన్: కుప్పం ప్రజల సౌకర్యార్థం త్వరలో విద్యుత్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఆయన నూతన బస్సు సర్వీసులు ప్రారంభించి, పట్టణంలోని తిరుపతి గంగమ్మ దేవాలయం వరకు తానే స్వయంగా బస్సు నడిపి స్థానికులను ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఏపీఎస్ ఆర్టీసీని ప్రక్షాళన చేస్తున్నట్టు తెలిపారు. కుప్పం డిపోను రాష్ట్రంలోనే ఆదర్శ డిపోగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

ఆర్టీసీ సర్వీసులు ప్రారంభిస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు మునిరత్నం

తప్పులు ఒప్పుకోరే..

- తూనికల కొలతల శాఖ తీరు ఇంతేనా..

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 7వ తేదీ ఇష్ట రాజ్యం అడిగేది ఎవరు... అనే శీర్షికతో చిత్తూరు జిల్లా తూనికల కొలతల శాఖ కార్యాలయం ఎప్పుడూ తెరుచుకోదు రోజుల తరబడి ఇదే తంతు అంటూ ప్రచురించిన కథపై. వివరణ ఇచ్చిన ఆ శాఖ అధికారులు ఏమాత్రం తప్పులు ఒప్పుకోక సిబ్బంది కొరత, జిల్లా మొత్తం పర్యవేక్షణ అంటూ అబద్ధపు వివరణలు ఇచ్చారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకునే ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించడం, కార్యాలయాన్ని తెరిచి ఉంచడం రోజువారి హాజరు పట్టికలో సంతకం పెట్టడం బాధ్యత కాదా..

వివరణ ఇచ్చిన తిరుపతి లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు చిత్తూరు లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులను వెనకేసుకు రావడం విడ్డూరంగా ఉంది.

సమన్యాయం అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-విజయపురం(నగరి): ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా అందరికీ సమన్యాయం అందించాలన్నదే న్యాయసేవల దినోత్సవం ఉద్యేశ్యమని నగరి జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది జగధీషన్ అన్నారు. న్యాయసేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోర్టు సిబ్బంది, కళాశాల సిబ్బంది సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలలో చట్టాల పట్ల అవగాహన కల్పించడం, వివిధ వ్యక్తుల మధ్య, సంస్థల మధ్య సామరస్యపూర్వక మార్గంలో పరిష్కారాన్ని సూచించడం మొదలగు లక్ష్యాలతో ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కొద్దిపాటి న్యాయ అవగాహన జీవితంలో అనేక సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. ఎన్నో సందర్భాలలో అధికార నిరంకుశత్వానికి, దర్పానికి న్యాయ అవగాహనా లేని సామాన్యులు, అమాయకులు బలి అవుతారని, ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నతంగా ఉన్నవారు సైతం అన్యాయానికి గురి అవుతారని తెలిపారు. కావున విద్యార్థులు న్యాయ అక్షరాస్యతను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర రాజు, న్యాయవాది మోహన్, ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా ప్రియ దర్శిని, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సుహాసిని, కోర్టు సిబ్బంది బాలాజి, విద్యార్థులు పాల్గొన్నారు.



గతంలో సమావేశానికి వస్తున్న వైస్ జెడ్పీ ఛైర్మన్‌ను అడ్డుకుంటున్న టీడీపీ

గత సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్

సమావేశం ఆగేనా.. సాగేనా.?

- మండల మీట్‌పై సర్వత్రా ఉత్కంఠ - నేటి సమావేశానికి అధికారులు సమాయత్తం - గళం వినిపిస్తారా.. గందరగోళం సృష్టిస్తారా..

ప్రజాశక్తి-యాదమరి: ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం ఈసారి సజావుగా జరుగుతుందా లేదా అనే ప్రశ్న ప్రజా ప్రతినిధుల్లో మొదలైంది. గత సమావేశం జూలై 21వ తేదీ నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి జెడ్పీ వైస్ ఛైర్మన్ బి ధనంజయ రెడ్డి సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చారు. అయితే అప్పటికే అక్కడకు చేరుకున్న కొంతమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు జెడ్పీ వైస్ ఛైర్మన్ కారును అడ్డుకున్నారు. కారు దిగి నడిచి వెళ్లాలని టిడిపి కార్యకర్త చెప్పడంతో దానికి వైసిపి వర్గీకులు ససేమిరా అని వెనుదిరిగారు. తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. అప్పట్లో. అయితే అక్కడే ఉన్న పోలీసులు కారుని అనుమతించాలంటూ కార్యకర్తలకు ఎంత చెప్పినా వారి వినకపోవడంతో ఏమి చేసేదిలేక జెడ్పీ వైస్ ఛైర్మన్ ధనంజయ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్, వైసీపీకి చెందిన ఎంపిటీసీలు, సర్పంచులు వెనుతిరిగారు. అప్పట్లో పోలీసులు ప్రేక్షకు పాత్ర వహించారు. ఈసారి సమావేశానికి హాజరవుతారా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ సారి అలాంటి సంఘటనలే పునరావతవుతుందా.. అయితే పోలీసులు వైసీపీ ప్రజా ప్రతి నిధులకు రక్షణ కల్పిస్తారా.. లేదా లేకుంటే ప్రేక్షకు పాత్రహిస్తారా.. ఈసారి సమావేశం జరుగుతుందా వాయిదా పడుతుందా అనే ప్రశ్నలు ప్రజాప్రతినిలో అనుమానాలు తలెత్తుతున్నాయి.

వైసీపీదే సంఖ్యా బలం..

మండలంలో వైసిపి పార్టీ ఎంపిటీసీలు సంఖ్యాబలం ఎక్కువగా ఉండడంతో సమావేశంను బాయ్ కాట్ చేస్తే ప్రజా సమస్యలుపై చర్చించే అవకాశం ఉండదు. ఈసారి వారు సమావేశానికి హాజరవుతారా.. ఈసారి సమావేశానికి వచ్చే జెడ్పీ ఛైర్మన్ అడ్డుకుంటారా.. లేక పోలీసుల రక్షణ కల్పించి సమావేశానికి అనుమతిస్తారా.. ఒకవేళ జెడ్పీ వైస్ ఛైర్మన్ సమావేశానికి రాకపోతే మూకుమ్మడిగా వైసిపి ప్రజా ప్రతినిధులు సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తారా.. ఇదేగాని జరిగితే ఈసారి మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చ జరిగే అవకాశం ఉండదు.

పలు అభివృద్ధి పనులపై వైసీపీ నిలదీసే అవకాశం

యాదమరి మండలంలో ప్రస్తుతం అమలు అవుతున్న ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న సిమెంట్ రోడ్లు, మినీ గోకులాలు, గృహ నిర్మాణ బిల్లులు, గత ప్రభుత్వంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు ఆగిపోవడంతో వాటిని కూడా సమావేశంలో చర్చకు పెట్టే అవకాశాలున్నాయి. ఉపాధి హామీ పథకం కింద మండలానికి 63గోకులాలు మంజూరు అయితే అందులో ఎక్కువ శాతం అనార్హులు కేటాయించారని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారే మాత్రం పట్టించుకోలేదని వైసిపి ప్రజా ప్రజలు వాపోతున్నారు. మండల సమావేశంలో చర్చకు పెట్టే అవకాశాలు ఉన్నాయి. సమావేశం జరిగితే ఇంకా పలు అంశాలపై నిలదీసే అవకాశం ఉంది.

అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు

మండల మీట్‌లో ప్రజాప్రతినిధులు ధ్వజం

ప్రజాశక్తి-సోమల: అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని మండల మీట్‌లో ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ ఈశ్వరయ్య అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజా సమస్యలపై చర్చించారు. పలు శాఖల అధికారులు తమ మూడు నెలల అభివృద్ధి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఆ తర్వాత మంజూరైన నిధులు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సభకు నివేదించారు. వైస్ ఎంపీపీ ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్ నడింపల్లి పంచాయతీ దళితవాడలో మూడు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఏడాది కావస్తున్న ఇంతవరకు వైర్లు ఇవ్వలేదని ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని విద్యుత్ కోసం ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. సోమలలోని కోటవీధిలో 15వేల రూపాయలు ఖర్చు చేసి ప్రజలు విద్యుత్ స్తంభాలను నాటుకున్నా ఏడాది కావస్తున్న ఇంతవరకు విద్యుత్ సరఫరా ఇవ్వలేదని తెలిపారు. షాదీ మహల్ నిర్మాణం పూర్తి కావస్తున్నా విద్యుత్ సరఫరా ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని అన్నారు. ఎంపీపీ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన పల్లె పండుగ కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటించడం లేదని జెడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్ ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించకుండా ప్రోటోకాల్ పాటించకుండా

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మండల కేంద్రంలోని ఒక శాఖ అధికారి ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహిస్తూ ఉన్నారని సభకు తెలియజేయగా ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ ఇకపై అలా జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. నంజంపేట ఎంపీటీసీ జిన్నా మాట్లాడుతూ సోమల నుంచి నంజంపేట మీదుగా పెద్ద ఉప్పరపల్లి వరకు 15 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బి రోడ్డు అధ్వాన్న స్థితికి చేరి గుంతలమయమై రాకపోకలు సాగించడం నరకప్రాయంగా మారుతోందని దీనివల్ల ఇతర ప్రాంతాల నుంచి పెళ్లి చూపులకు వచ్చినవారు పెళ్లిచూపులు చూసి ఆ తర్వాత నిశ్చితార్థానికి ససేమిరా అంటున్నారని కారణాలు అడిగితే మీ రోడ్లు చూస్తూ ఉంటేనే మాకు మా బిడ్డలను ఇవ్వాలనిపించడం లేదని నిరాకరిస్తున్నారని వెంటనే సోమల నుంచి నంజంపేట మీదుగా పెద్ద ఉప్పరపల్లి రోడ్డును వెంటనే తారు రోడ్డు వేసి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చాలని మగ బిడ్డలకు ఆడబిడ్డలకు పెళ్లిళ్లు జరిగే విధంగా చూడాలని సభకు వివరించారు. మండల కేంద్రంలో రూ.30లక్షలతో నిర్మించిన ఎస్సీ, ఎస్టీ బాలికల వసతిగృహం విద్యార్థులు లేక నిరుపయోగంగా ఉందని భవనాలు శిథిలావస్థకు చేరుతున్నాయని వసతి గృహ భవనాలను ఉపయోగించుకునే విధంగా చూడాలని కోరారు. మండల కేంద్రంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండులో ఆటోలు తోపుడు బండ్లు ద్విచక్ర వాహనాలు ఆర్టీసీ బస్సులు నిలపడానికి అడ్డుగా ఉంటున్నాయని ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులు నిలిచే విధంగా ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్‌లోని బస్సులు ఎక్కే విధంగా చూడాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. మండలంలోని మూడు ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర పరిస్థితులలో వైద్యులు రాత్రి వేళల్లో అందుబాటులో ఉండడం లేదని 24 గంటల ఆసుపత్రిగా స్థాయిని పెంచి వైద్యులు ఉండే విధంగా చూడాలని 108 వాహనానికి ఫోన్ చేసినా కూడా సకాలంలో రావడం లేదని సభ్యులు సమావేశంలో తెలిపారు. కాగా విద్యుత్ శాఖ సమస్యలపై ఏఈ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులు తెలిపిన సమస్యలను నాలుగు రోజులలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పలు శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బందోబస్తు నడుమ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం పై బందోబస్తు పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా నిర్వహించడంపై సభ్యులు పోలీసు శాఖపై ప్రశంసల వర్షాన్ని కురిపించారు.

ప్రణాళికా బద్ధంగా తరగతులు నిర్వహించాలి

ప్రజాశక్తి-విజయపురం(నగరి): తరగతులను ప్రణాళికాబద్దంగా నిర్వహించాలని డీవైఈవో ప్రభాకర్‌రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని ముడిపల్లి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా సెల్ఫ్ అసెస్మెంట్ ఇంగ్లీష్ ఎగ్జామ్ రాస్తున్న పిల్లలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్స్ పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఈ సంవత్సరం 10వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక తరగతులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల్ని సమావేశపరిచి విద్య యొక్క ప్రాముఖ్యత తెలియపరిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని నవ్యకు ఉపాధ్యాయుడు ఆనంద మోహన్ రూ.1116 ప్రోత్సాహంగా అందించగా, డివైఈవో రూ.500 అందజేసి ప్రసంశలు అందించారు.

క్రైం కార్నర్

బైక్‌ను ఢీకొన్న కారు

- ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-పెద్ద పంజాణి: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ఒకరు మృతి చెందగా మరొక యువకునికి తీవ్రగాయాలైన సంఘటన పెదపంజాణి మండలం తులసమ్మ గుడి గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం మేరకు.. గంగవరం మండలం నడుంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ(30) పలమనేరు టౌన్‌కు చెందిన అప్సర్ (19), ఇద్దరు కలిసి తన అనారోగ్య ఇబ్బంది దృష్ట్యా మదనపల్లి హాస్పటల్ చికిత్స తీసుకొని తిరిగి పలమనేరుకు బయలుదేరారు. మండల సమీపంలోని తులసమ్మ గుడి క్రాస్ వద్దకు రాగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొని లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. అప్సర్ తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో పలమనేరుకు తరలించారు. మృతి చెందిన లక్ష్మీనారాయణను పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని చిన్నగొల్లపల్లి పంచాయతీ కోడిదానిపల్లికి చెందిన రైతు శరవణ(40) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు.. అదే గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి శరవణ మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తరువాత వెల్లడిస్తామన్నారు.

ప్రతి ఇంటిని హౌస్ హోల్డ్ జియో ట్యాగ్ చేయాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని గ్రామ పంచాయితీల్లోని గ్రామాల్లో ప్రతి ఇంటిని జియో ట్యాగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో బాలాజీ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగాపురం గ్రామంలో జరుగుతున్న హౌస్

హోల్డ్ జియో టాగింగ్ ఆన్లైన్ కార్యక్రమాన్ని ఎంపీడీవో బాలాజీ పరిశీలించి సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గృహాల జియో టాగింగ్ కార్యక్రమం చేయించుతున్నామని, అలాగే ప్రత్యేక ప్రతిభావంతులకు అందరి వద్ద యూనిక్ డిజిబులిటీ ఐడెంటి కార్డులు ఉన్నాయా లేదా అని సర్వే కార్యక్రమాన్ని కూడా సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారని, ప్రత్యేక ప్రతిభావంతులకు యుడిఐడి కార్డులు లేనిచో, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, ఫోటో ఇతర వివరాలతో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగస్తులు ఎక్కడికక్కడ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ అనంతరం వారికి యూడిఐడి కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చుని, ఎన్‌పిసిఐ, ద్వారా ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో అనుసంధానం చేస్తూ లింక్ చేసుకోవలసిందిగా గ్రామస్తులకు ఎంపీడీవో సూచించారు.

అన్నదానం

అన్నదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో కేశవరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆర్థిక సహాయంతో రోగులకు శుక్రవారం అన్నదానం చేపట్టారు. రోగులు ఆకలితో ఉండకూడదని ఉద్దేశంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన డాక్టర్ దుర్గాదేవి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు దుర్గాదేవి, ప్రవీణ్, సిహెచ్ఓ శ్రీనివాసులు, మండల రెడ్ క్రాస్ అధ్యక్షులు పాపిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని కడపనత్తం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం నంద గోపాల్ రెడ్డి, పీడీ మాస్టర్ చిరంజీవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 29న తిరుపతి మంగళం ట్రెండ్స్‌లో జరిగిన అండర్ 17 బాల బాలికల బేస్‌బాల్ సెలక్షన్స్‌లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు పేర్కొన్నారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బద్రీనాథ్, 9వ తరగతి చదువుతున్న స్నేహ, గాయత్రీలు రాష్ట్ర స్థాయి

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

అవ్వకు వైద్య పరీక్షలు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కూడు గూడు లేక దీనస్థితిలో అవ్వ అనే శీర్షిక శుక్రవారం ప్రచురితమైంది. పాఠకులకు విధేయతమే. ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన పచ్చికాపల్లం ప్రాథమిక వైద్య అధికారిని డాక్టర్ సురేఖ తమ సిబ్బందిని దిశా నిర్దేశం చేశారు. మండలంలోని తిరుమలయ్య పల్లి పాల శీతల కేంద్రంలో ఉన్న మునెమ్మ ఆరోగ్య పరిస్థితిని తెలియజేయాలని సూచించారు. ఆమె సలహా మేరకు ప్రాథమిక వైద్య చికిత్సను అందించారు.

ప్రజాశక్తి వార్తతో వైద్య యంత్రాంగం చికిత్స చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రజలకు వివరించి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలో చిత్తూరును మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు.

సంపూర్ణ పారిశుధ్య పనులు

పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో శుక్రవారం సంపూర్ణ పారిశుద్ధ్య పనులపై దృష్టి సాధించారు. ఎంపీడీవో చంద్రమౌళి ఆదేశాలతో పంచాయతీ ఈవో నాగరత్నమ్మ, సర్పంచ్ ధనంజయ వర్మ ఆధ్వర్యంలో శుక్రవారం పుత్తూరు – చిత్తూరు జాతీయ రహదారికి ఇరువైపులా జెసిబితో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఇళ్ల వద్ద వాళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటే గ్రామాల అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈవో వెంట సర్పంచ్ ధనంజయవర్మ, కార్యదర్శులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసులో నలుగురికి జైలు శిక్ష

ప్రజాశక్తి-విజయపురం(నగరి): వరకట్నం తేవాలని వేధించిన కేసులో నలుగురికి స్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో శిక్ష పడింది. సీఐ మహేశ్వర్ తెలిపిన వివరాల మేరకు.. నాగలాపురం మండలం వెల్లూరు దళితవాడకు చెందిన బద్రి, నింద్ర మండలం ఆరూరు వడ్డిండ్లు చెందిన గ్రేసీని ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. వివాహానంతరం అతనితో పాటు అతని తల్లిదండ్రులు వరకట్నం కోసం గ్రేసీని వేధించడం ప్రారంభించారు. దీంతో గ్రేసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరచగా ఏపీపీ రమాశాంతి వాదనలు విన్న జడ్జి గోపాలకృష్ణ నిందితులైన పి.బద్రి అతని తల్లిదండ్రులు ఆర్ పురుషోత్తం, అంజల, అక్క ఎస్ సంగీతలకు రెండున్నరేళ్ల జైలు శిక్ష రూ.2 వేలు చొప్పున జరిమానా విధించారు. కోర్టు పీసీ చిరంజీవి వారిని జైలుకు తరలించారు.

చిత్రపటాలు అందజేత

ప్రజాశక్తి-విజయపురం: నగరి మున్సిపల్ ఎంపీడీవో కార్యాలయ ఆరవణంలో ఉన్న సచివాలయానికి శుక్రవారం టీడీపీ నాయకులు ఉమాపతిరాజు, అయ్యప్ప, భూపతిలు సీఎం , ఉప ముఖ్యమంత్రి చిత్ర పటాలను అందించారు. అలాగే బిజెపి నాయకుడు రాజు దొరై ,జనసేన పార్టీ నాయకులు, ఉపేంద్రరెడ్డి, కోమల, రవిరయాల్, రాకేష్, పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు వైద్య సేవలు

ప్రజాశక్తి-విజయపురం(నగరి): అడిషనల్ సివిల్ జడ్జి వి గోపాలకృష్ణ ఉత్తర్వుల మేరకు స్థానిక శిరీడ్స్ దివ్యాంగుల పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక ఏరియా ఆస్పత్రి సిబ్బంది పాఠశాలలోనే వైద్యసేవలు అందించారు. శుక్రవారం పాఠశాలకు వెళ్లిన వారు అక్కడున్న దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి వైద్యులు, పాఠశాల నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గార్మి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో గురువారం రాత్రి ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో గార్మి పండగ ఉత్సవాలు జరిపారు. అల్లాకు ప్రతిరూపమైన జెండాలను గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించి ప్రతిష్టించి ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

11న జాతీయ విద్యా దినోత్సవం

ప్రజాశక్తి-చిత్తూరు టౌన్: చిత్తూరు నగరంలోని నాగయ్య కళాక్షేత్రంలో ఈ నెల 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు శుక్రవారం కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11న ఉదయం 10:30 గంటలకు మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మైనారిటీ మత పెద్దలు ఉపాసకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మండలంలో మూవీ డైరెక్టర్ గోపి వర్మ సందర్శన

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: గోపి వర్మ క్రియేషన్స్ అద్వర్యంలో రాయలసీమ ప్రేమకథ మూవికొరకు బైరెడ్డిపల్లి లొకేషన్స్ చూడటానికి రాయలసీమ ప్రేమ కథ మూవిం డైరెక్టర్ గోపి వర్మగారు శుక్రవారం మండలంలోని చేరుకున్నారు. ఆయనకు మండలంలోని డాన్స్ మాస్టర్ కిషోర్ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం కైగల్, కార్వేటకొంటే, కొత్రేపల్లి కొండ నెల్లిపట్ల సుబ్రమణ్య స్వామి కొండ వివిధ ప్రాంతాలను మూవీ లోకేషన్ షూటింగ్ కొరకు మండలంలోని డాన్స్ మాస్టర్ కిషోర్‌తో పాటు ఈ ప్రాంతాలను శుక్రవారం సందర్శించినట్లు గోపి వర్మ మాట్లాడుతూ చాలా బాగుంది అని ఈ మూవీతో హీరో యుంకర్ రవి, మూవి హీరో తండ్రిగా సుమన్, రాయల సీమ ప్రేమకథ తిరుపతి తమిళనాడులో ప్రస్తుతం షూటింగ్ నిర్వహిస్తున్నామని త్వరలోనే బైరెడ్డిపల్లి మండలంలో కూడా నిర్వహించే అవకాశం ఉందని

వారు తెలియజేశారు. స్టూటింగ్ చేస్తారు – ముఖ్యంగా అనంతపురం, తిరుపతి, మదనపల్లి, బంగారుపాళ్యం, బైరెడ్డిపల్లి సూటింగ్ జరుగుతుందని వారు తెలిపారు. ముఖ్యంగా ఈ మూవీ మేకింగ్ చేయణానికి ఎక్కువగా రాయలసీమ ప్రాంతంలో వారికి ఎక్కువ అవకాశం ఇస్తున్నట్లు గోపి వర్మ చెప్పారు. ఈ కార్యక్రమంతో మాల్లిక్, బాలాజి, నాగరాజు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-చౌడేపల్లి: సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీ ఎం జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పెద్ద కొండామరి పంచాయతీ దిసాక్రెడ్ గ్రోవ్‌లో సత్సంగ్ ఫౌండేషన్ మదనపల్లి నక్కలదిన్నె స్వాస్థ్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఎముకలు, గర్భిణీ స్త్రీలు, దంత ఫిజియోథెరపీకి సంబంధించిన 150మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణురాలు సుజాత రామచంద్రన్ ఆయుర్వేదం యొక్క విశిష్టతను వివరించారు. ఫౌండేషన్

వ్యవస్థాపకులు శ్రీ ఎం జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 2 నుంచి 10వరకు సంస్థలో ఉచిత ఆయుర్వేద ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ తేజందర్ వలై ప్రతినిధులు వైద్యులు పాల్గొన్నారు.

దారి కల్పించాలని వినతి

ప్రజాశక్తి-గంగవరం: వ్యవసాయ భూములకు దారి కల్పించాలని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని గంద్రాజు పల్లి పంచాయతీ సరమట్లపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతులు తమ పొలాలకు వెళ్లడానికి దారి సమస్య ఉందని అధికారులకు వివరించారు. గ్రామానికి సమీపాన రెడ్డప్ప, గోపాలు, కేశవరెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు అగ్రకులాల వారి గ్రామానికి అనుకుని ఉన్నాయని మిగతా రైతుల వ్యవసాయ భూములకు వెళ్లడానికి దారి ఇవ్వకుండా అడ్డగిస్తున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. దీనితో ఈ మధ్యలో అమ్మవారి దేవాలయంతో పాటు ధాన్యాలు శుద్ధి చేసుకోవడానికి గుట్ట కూడా ఉందని గ్రామస్తులందరూ అక్కడే ధాన్యాన్ని శుద్ధి చేసుకుంటారని, దేవాలయం కూడా ఆ దారి మీదుగాని వెళ్లాలని అలాంటి పరిస్థితులలో వీరు ఉద్దేశపూర్వకంగా దారి వదలకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. ఇది చూసుకొని మిగతా రైతులు కూడా వారి పొలాల వద్ద ముళ్ళకంపలు వేసి అడ్డగిస్తున్నారని అంటున్నారు. గతంలో ఈ విషయమై స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వారి దృష్టికి కూడా తీసుకు వెళ్ళామని అన్నారు. కావున రెవెన్యూ అధికారులు స్పందించి రైతుల సౌకర్యార్థం వారి పొలాలకు దారి కల్పించాలని అన్నారు. దీనితో పటు కొంతమంది రైతులు రాజకాలవన సమేతము చదును చేసి వ్యవసాయం చేసుకుంటున్నారని ఇవన్నీ రెవెన్యూ అధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరుచున్నారు.

ఓటరు సవరణకు దరఖాస్తు చేసుకోండి

- తహశీల్దార్ రాజేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఓటరు సవరణకు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో బిఎల్‌ఓలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నదని 17 సంవత్సరాల నిండిన వారికి ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందనితెలిపారు. అదేవిధంగా ఓటర్ లిస్టులో చేర్పులు మార్పులు చేపట్టేందుకు సౌకర్యం ఉందన్నారు. ఈనెల 9, 10, 23, 24 తేదీలలో గ్రామంలోని బిఎల్వోలు బిఎల్ఓ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని ఈ విషయాన్ని గ్రామంలో దండోరా రూపంలో తెలియజేసి నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది బాబు మధుసూదన్, లావణ్య పలువురు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

యాదమరిలో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-యాదమరి: యాదమరి మండల కేంద్రంలో 68వ రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలను శుక్రవారం తహశీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో వేణు, ఎంఈఓ రుక్మిణి ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి రుక్మిణి మాట్లాడుతూ మూడు రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి లోటు రాకుండా వారికి అవసరమైన ఏర్పాట్లు చేసామని తెలిపారు. రాస్తాయి పోటీలు యాదమరి మండలంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. యాదమరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా సహాయ

సహకారాలు అందించాలని కోరారు. ఈ రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలు 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మూడు రోజులు యాదమరి ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్నామని స్కూల్ ఫెడరేషన్ కార్యదర్శి వసంత కుమారి తెలిపారు. కుస్తీ పోటీలు మూడు రోజులపాటు ఆర్గనైజింగ్ కార్యదర్శి వ్యాయామ ఉపాధ్యాయుడు రవి హర్షవర్ధన్, దాము కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-ఐరాల: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు తెలిపారు. శుక్రవారం ఐరాల మండలంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. బాల కార్మికుల కోసం తనిఖీలు చేపట్టారు. ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని బాలలు బడికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు ఆనంద బాబు, గ్రేట్

విజన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ జివి సుబ్రహ్మణ్యం బాబు, తవణంపల్లి మండల విద్యా శాఖధికారి త్యాగరాజు రెడ్డి, ఐరాల మండల విద్యాశాఖ అధికారులు రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు, పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ 1098 సబిత, సిడిపిఓ నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MOULIKA E.S (Old Name), D/o K.Elongoven, No.6938735P SEP, residing at 1062, DSC PL OTA, Officers Training Academy Chennai, hereby declare that I have changed my name as E.MOULIKA (New Name) for all future purposes.

IN THE COURT OF PRL.CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.S.No. 65 of 2024

Between:
G.Thyagarajulu Naidu ...Plaintiff
And:
C.S.Sankar ...Defendant

SUMMONS TO THE DEFENDANT

To:
C.S.Sankar, S/o C.S.Sudhakar,
R/at D.No.1-120, Mogili Village,
Mogili Mittoor Post,
Bangarupalyem Mandal,
Chittoor District.

Sir,
Please take notice that the above named plaintiff filed the above suit as against you for recovery of suit amount with future interest and costs basing on the suit promissory note executed by you and the above suit is posted to **06-12-2024** for your appearance before the said court. Please be present on the said date at about **10-30 AM** either in person or through an advocate and to raise objections if any, failing which the matter will be decided as exparte in your absence.

Sd/-**A.JYOTHI RAM,**
Advocate for Plaintiff
Place: Chittoor, Date: 07-11-2024